ఇఫ్తార్ విందులో చెవిరెడ్డి, దద్దాల



ఇఫ్తార్ విందులో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు చెవిరెడ్డి, దద్దాల

పామూరు: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పామూరులో ఏఎంసీ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ సెంట్రింగ్ చాంద్ బాషా, 4వ ఎంపీటీసీ సభ్యుడు షేక్ అబ్దుల్ శుక్రవారం రాత్రి స్థానిక విరువూరు రోడ్డులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులు వారికి ఘనస్వాగతం పలికారు. వారిరువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దువా (ప్రార్థన) నిర్వహించి ఇఫ్తార్ విందు ఆరగించారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, షేక్ నాయబ్‌రసూల్, పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, షేక్ గయాజ్, వెలిగండ్ల, కనిగిరి జెడ్పీటీసీలు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, ఇర్రి కష్టారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, కొత్తూరి రవి, మంచికంటి మధు, పబ్బతి సూరి, ఓగూరి ఏడుకొండలు, పుట్లూరి శివ, గాజులపల్లి శ్రీనివాసరెడ్డి, జాజం శ్రీరాములు, పలువురునాయకులు,ముస్లింసోదరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని శుక్రవారం రాత్రి పట్టణంలోని దేవాంగనగర్‌లో పార్టీ శ్రేణులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, దద్దాల మంజు భార్గవి దంపతులతో పాటు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్. మాణిక్యరావు, పార్టీ నాయకులున్నారు.

చెవిరెడ్డిని సన్మానించిన దద్దాల

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని శుక్రవారం కనిగిరిలో పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సన్మానించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనిగిరికి వచ్చిన సందర్భంగా రెడ్డి కార్పొరేషన్ చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి క్యాంపు కార్యాలయంలో కొద్దిసేపు దద్దాల నారాయణతో, పార్టీ నాయకులతో మాట్లాడారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ అత్యాల జఫన్య, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, జి. బొర్రారెడ్డి, మూలే గోవిందరెడ్డి, దేవకి రాజీవ్, తదితర నాయకులున్నారు.



చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్



చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న దద్దాల నారాయణ, చైర్మన్ గఫార్, పార్టీ శ్రేణులు

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

కనిగిరి రూరల్:

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే పేద వర్గాల అభ్యున్నతి జరిగిందని.. ఆ పార్టీ అభ్యర్థి దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి అన్నారు. పట్టణంలోని 11వ వార్డులోని దేవాంగ నగర్‌లో చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆమె మాట్లాడుతూ పేద సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం చేయాలని కోరారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్. మాణిక్యరావు, దేవకి వెంకటేశ్వర్లు, తమ్మినేని సుజాత, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ రసూల్, చింతం శ్రీను, కంటు గురయ్య, మీరావలి, అంజయ్య, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, స్థానిక నాయకులు మౌలాలి, ముకరంజీ, అలగోజి మస్తాన్, కాలేషా, పీర్ హుస్సేన్, చాంద్, కాలేషా వలి, వి. ప్రసాద్, తలమల్ల ఖాశిం, గౌస్ పీరా, విజయ్, రమణయ్య, శివ, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, రాజీవ్, దేవరాజ్, సయ్యద్ రిజ్వానా ఖాలక్, దాసరి మురళి, పసుపులేటి అరుణోదశర్, బొట్టు శ్రీను, రహిమాన్, నాగూర్‌వలి, నాగూర్‌బీ, భారతీ, నాగమణి, షకీలా, శివ, వెంకట్రావు పాల్గొన్నారు.



ఇంటింట ప్రచారంలో దద్దాల మంజు భార్గవి, చైర్మన గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరితారెడ్డి

జగనన్న ప్రభుత్వంలోనే సంక్షేమ పాలన

కనిగిరి రూరల్: జగనన్న ప్రభుత్వంలోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన జరిగిందని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి (బన్నీ) అన్నారు. అడ్డ రోడ్డు, బల్లిపల్లి, బాల వెంకటాపురం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన తెచ్చి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిలిచారని కొనియడారు. జెడ్పీటీసీ మడతల కస్తూరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ ఇండ్లా ధనలక్ష్మి, ఎంపీటీసీ దేవసాయం, మాజీ ఎంపీటీసీ బాల మాలకొండారెడ్డి, వాకుమళ్ల రాజశేఖర్‌రెడ్డి, కోటంశెట్టి మోహన్‌రావు, రామసుబ్బారెడ్డి, మండల సేవాదళ్, రైతు అధ్యక్షులు శ్రీ హరిరెడ్డి, సిద్దారెడ్డి, యూత్ నాయకులు మహేంద్రారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మాల్యాద్రి, పాశం కొండయ్య, మూలే గోవిందారెడ్డి, ప్రసాద్, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి, ముత్యాల సుధాకర్‌రెడ్డి, మూలే మాలకొండారెడ్డి, చిరంజీవి, పాలం రాజశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, లక్ష్మీ రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.



ప్రచారంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రామానాయక్, పక్కన ఎస్సై సైదుబాబు

పామూరు: ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ యం.రామానాయక్ అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ 33 మందిపై కేసులు నమోదుచేశామన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తీసుకువస్తున్న ముగ్గురి నుంచి స్వాధనం చేసుకున్న 13 లీటర్ల ఇతర రాష్ట్రాల మద్యం, అనుమతికంటే అధికంగా తరలిస్తున్న 30 మంది నుంచి 102 లీటర్ల ఏపీ మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. 164 మందిని బైండోవర్ చేశామన్నారు. 30 యాక్ట్, 144 సెక్షన్ ఎన్నికల కోడ్ తొలగేవరకు అమలులో ఉంటాయన్నారు. తిరగలదిన్నె, బొట్లగూడూరువద్ద, సీఎస్‌పురం మండలంలో అంబవరం కొత్తపల్లి వద్ద చెక్ పోస్టులు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సోషల్‌మీడియాపై పూర్తి నిఘా ఉందని అభ్యంతర, రెచ్చగొట్టే పోస్టులు పెడితే తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించి ఒక్క మద్యం బాటిల్ కలిగిఉన్నా వారిపై కేసున మోదుతోపాటు, వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎస్సై యం.సైదుబాబు ఉన్నారు.

సీఎం జగన్‌తో పేదల అభ్యున్నతి

పామూరు: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జనరంజక పాలన అందిస్తున్నారని, పేదల కష్టాలు తీర్చి వారి బాగుకోసం పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎంగా చేసుకుందామని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయి కిరణ్ అన్నారు. శుక్రవారం పామూరు ఎర్రచేలు ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, అంబటి కొండారెడ్డి, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, చల్లా సుబ్బారావు, షేక్ గయాజ్, షేక్ అబ్దుల్, ఇర్రి కృష్ణారెడ్డి, యాటా రాఘవేంద్ర, మాదిరెడ్డి నారాయణరెడ్డి, ఇర్రి వినోద్, ఓగూరి ఏడుకొండలు, షబ్బీర్, గాయకవాడ సుభాషిణి, పద్మ, శ్రీరాం శ్రీను, జాజం శ్రీరాములు, పి.బాల సిద్ధయ్య, పుట్లూరి శివ, యోగీశ్వరరెడ్డి, యం.అనంతరెడ్డి, తిరుమల, ఆంజనేయులు, జిలానీ, సూరిపోగు మాల్యాద్రి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పామూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మాలకొండ ఆదాయం రూ.80,37,644

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి సంబంధించిన 13 వారాల 21 హుండీల లెక్కింపు ఆదాయం రూ.80,37,644 వచ్చినట్లు ఆలయ కార్యానిర్వాహణాధికారి కేబీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. హుండీల లెక్కింపులో భాగంగా బంగారం 185 గ్రాములు, వెండి 1.08 కిలోలు, యూఎస్‌ఏ 76 డాలర్లు, ఆస్ట్రేలియా 100 డాలర్లు, యుఏఈ 200 దిరమ్లు, వచ్చినట్లు తెలపారు. కందుకూరు కార్యానిర్వాహణాధికారి వై. బైరేగి అధ్వర్యంలో జరిగింది.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

● కనిగిరి డీఎస్పీ రామరాజు

పొన్నలూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కనిగిరి డీఎస్పీ రామరాజు కోరారు. పొన్నలూరు, విప్పగుంట, రావులకొల్లు గ్రామాల్లో శుక్రవారం కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించి ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల నేపథ్యంలో గొడవ పడి కేసులు నమోదైతే ఇబ్బందులకు గురవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కొండపి సీఐ పాండురంగారావు, స్థానిక ఎస్సై ఎంవీ రాజేష్, కొండపి ఎస్సై బాజీబాబు పాల్గొన్నారు.

ఎన్నికలకు ప్రజలంతా సహకరించాలి

హనుమంతునిపాడు: రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కనిగిరి డీఎస్పీ రామరాజు అన్నారు. శుక్రవారం వేములపాడు బస్టాండ్ సెంటర్‌లో కవాతు నిర్వహించారు. సీఐ వెంకటేశ్వరావు, ఎస్సై కె.శివనాగరాజు,సీఆర్‌పీఎఫ్ పోలీసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పొన్నలూరులో సాయిధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ రామరాజు



వేములపాడులో మాట్లాడుతున్న డీఎస్పీ రామరాజు

చికిత్స పొందుతూ యువకుడు మృతి

మర్రిపూడి: మండలంలోని వెంకటకృష్ణాపురం బస్టాండ్ సెంటర్ వద్ద ఈ నెల 19న రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో బారెడ్డి ఏడుకొండలు(62) అక్కడికక్కడే మృతి చెందగా, మండలంలోని గుండ్లసముద్రం గ్రామానికి చెందిన వీరమోసు వెంకటేశ్వర్లుకు(42) తీవ్ర గాయాలైన విషయం విధితమే. అయితే తీవ్రగాయాలైన వీరమోసు వెంకటేశ్వర్లు ఒంగోలు వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడు వెంకటేశ్వర్లుకు భార్య, కుమారుడు, కుమార్తెలు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

సీఎస్‌పురం (పామూరు): క్రీస్తు బోధనలు అనుసరణీయమని రెవరెండ్ ఫాదర్ బి.మనోహర్ అన్నారు. గుడ్‌ఫ్రైడే శుక్రవారం సీఎస్‌పురంతో పాటు మండలంలోని పలు చర్చిల్లో నిర్వహించారు. గణేశునిపల్లి ఆర్సీఎం చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్ మనోహర్ మాట్లాడుతూ భగవంతుడు ఒక్కడే అనేది అన్ని మతాల సారాంశమన్నారు. శిలువను మోస్తూ ప్రదర్శన నిర్వహించారు. డీకన్, కమిటీ సభ్యులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయమని వెలిగండ్ల విముక్తి బాప్టిస్టు చర్చి పాస్టర్ కె. జోసఫ్ సిద్దార్థ అన్నారు. శుక్రవారం వెలిగండ్ల, మొగళ్లూరు, గోకులం, గుడిపాటిపల్లి, పి రాళ్లపల్లి, వెదుళ్లచెరువు, కంకణంపాడు, ఇమ్మడిచెరువు, మోటుపల్లి, మరపగుంట్ల, నాగిరెడ్డిపల్లిలో ప్రార్థనలు నిర్వహించారు.

హనుమంతునిపాడు: మండల కేంద్రం హనుమంతునిపాడు, గాయం వారిపల్లి, కూటాగుండ్ల, హాజీపురం, వాలిచర్ల, ఉమ్మనపల్లి తదితర గ్రామాల్లో భక్తి గీతాలు ఆలపించారు. హనుమంతునిపాడులో సిలువ యాత్రను నిర్వహించారు.

టంగుటూరు/పొన్నలూరు: టంగుటూరు మండలంలో గుడ్ ఫ్రై డే వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. వెంకటాయపాలెం రోడ్డులో ఉన్న న్యూలైఫ్ పరిశుద్ధ ఆరాధన మందిరం, జయవరంలోని జాయ్ చర్చిలో పాస్టర్ డేవిడ్ లివింగ్‌స్టన్, టంగుటూరులోని నూతన ఎరుషలేం క్రైస్తవ ప్రార్థన మందిరంలో, పాకల రోడ్డులో న్యూలైఫ్ పరిశుద్ధ ఆరాధన మందిరంలో డాక్టర్ సుదర్శన్ దైవ సందేశాన్ని అందించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన సిస్టర్ శుభవాణి ప్రత్యేక గీతాలాపన చేశారు. దైవజనురాలు ఎస్తేరు రాణి, దైవ సేవకులు సమూయేలు, సంఘ సభ్యులు, అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొని శుభ శుక్రువారం ఆరాధనని శ్రద్ధలతో ఆచరించారు. పొన్నలూరులోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ చుండి ప్రభాకరరావు వాక్యోపదేశం చేశారన్నారు. ఏసుక్రీస్తు శిలువలో మరణం పొందారన్నారు.